Regd. No. H.NL. 18 విడి ప్రతి 60 పైసలు 12-6-1981 శుక్రవారం

సెంట్ జోసఫ్
హైస్కూలు, దర్గామిట్ట
విద్యార్థులకు
మధ్యాహ్నం భోజనము
ఏర్పాటు చేయబడివున్నది.
— సంప్రదించండి —
జ్యోత్స్న రెసిడెన్షియల్
హాసల్
24/1816 30. దర్గామిట్ట, నెల్లూరు-3

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 24

అన్ని స్కూళ్ళ
యూనిఫారం
వస్త్రములు
కాటన్, టెరికాటన్‌లలో
లభించును,
మాడరన్ స్టోర్స్
ట్రంకు రోడ్డు నెల్లూరు

# అంజయ్యా! అసాధ్యుడవేనయ్యా.!

ఇద్దరు కంపాలవాళ్ళమధ్య ఒక రథ యిత విసవిస్తున్నారట. రాత్రింతా కంపారి వాళ్ళు మత్తుంతో కొడుతూ కిమస్పత్రి చేసుకుంటుంటే, మధ్యలో వున్న రథ యితకు నిద్రలేక నానాబాధపడేవాడట. ఇలాలా లేదని ఒకసారు కంపారివారికి రివి వరిచి, అహింద్గా యిక్కమాంది, మీకు యింట్లోకి, యిక్కడ అతను అక్కడికి మారారు. మాటయిచ్చిన ప్రకారం యిల్లు మారారన్నమాట.

ప్రస్తుతం రాష్ట్రరాజధాని పరిస్థితి యిలాగే వున్నది. శాసనసభ జరుగుతుండగా మొదలైన యిళ్ళదోపిడీలు, యింకా సాగుతునేవున్నవి. "నేను పారిపోను, ఏవి

రాజధాని రాజకీయ విలేఖరి

ఏదో కొంత ముట్టచెప్పుకుంటావని, యిద్ద రికీ కొంత డబ్బుయిచ్చాడట వాళ్ళిద్దరూ యిళ్ళుఖాళీచేయడానికి అంగీకరించి అలాగే యిళ్ళు ఖాళీ చేయడానికి మొదలెట్టారు. రథ యిత సంతోషించి, ఆరాత్రినుండిహాయిగా నిద్రపోవచ్చుననుకున్నాడు. కానీ మళ్ళీ రాత్రిఅవే సమ్మెటచప్పుళ్ళు వినిపించాయి. తెల్లారగానే చూస్తే ఆయి ద్దరు కంపారి ఈ చేసి చూపెడతాను" అని చెప్పిన హోం మంత్రి ప్రభాకరరెడ్డి ప్రస్తుతం పంచా యతీసమితి ఎన్నికలలో పరివర్తమౌతూ వున్నందున, అంతగా పట్టించుకోలేక పోయారు. అతన్ని కాదనమార్చలేని ముఖ్యమంత్రి అంజయ్య తానేస్వయంగా మారువేషాలలో, అంబాసిడర్ కారులో ఒక రాత్రింతా తెగతిరిగి అలసిపోయారు. దొంగలమాత్రం యధాశక్తి దోచు కుంటూనేవున్నారు అసెంబ్లీలో విమర్శం వలన అసమర్థరాజధానిలో కొందరుపోలీస్ వారిని అటూ ఇటూ మార్చినట్లుచెప్పారు. కాని రాజధానిలో చిరకాలంగా పాతుకు పోయినవారు ఒకపేటనుండి మరొక పేటకు మారడంతప్ప. కొత్తదేమీలేదు. రాజకీయంగా పట్టుదలలేని పాలకులు వున్నంతవరకూ పౌరులకు రక్షణలేదు. కాకుంటే ఉత్తరాదిలోని బీహారు, ఉత్తర ప్రదేశ్‌లతో పోల్చిచూస్తే మనం నయం అని కొందరంటున్నారు. అదేతృప్తి.

o o o

మంత్రులమధ్య సఖ్యత పోరుగా సమితి ఎన్నికలు పూర్తయ్యాయి. ఇక ముందు శాసనసభ్యులకు సమితి అధ్యక్షు లకూ సంబంధం ఎలావుంటుంది అనేది చిక్కుసమస్యగానే వున్నది. కానీఈఎన్ని కల వ్యూహమా అని ఎవరు ఎటువంటి వాసనేది తేలింది కాంగ్రెస్ ఐలో ఐక్యత అనేది పెరుగుతోందటూరలో పెరుగు వంటిదే. డబ్బు నిజాయం లోగడ ఎన్ని కలకంటే యింకా పెరిగిపోయింది. ముఖ్య మంత్రి మాట వినేమంత్రి ఎవరులేరు. ఎవరిదారివారిది. మంత్రులెవరూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని ముఖ్యమంత్రి అన్నారు. వెంటనే తెలిసో తెలియకో అధికారపూర్వకంగా కార్లను వాడరా దన్నారు. అంటే పాల్గొన్నవారు అనధికార కార్లను వాడమనేగా? రాజధానిలో మంత్రి ఎవరూ లేకుండా ఎన్నికలలో నిమగ్నమై అధికార దుర్వినియోగం బాగాచేసారు. విప రీతంగా హామీలు యిచ్చారు.

ఎవరికివారు తామే నిసలైన ఇందిరా గాంధీ వారసులమని చెప్పుకున్నారు. ముఖ్యమంత్రి కొందరికి డబ్బిచ్చి బల



వరచారు, పార్టీ టిక్కెట్టు యివ్వకుండా యిలాచేయడం ఎవరికి నచ్చలేదు యూత్ కాంగ్రెస్ (ఐ)అధ్యక్షుని హవమ తగాదే

—కొరవ 10వ పేజీలో

BSTD : 1981 PHONE : 939

## SIMHAPURI PUBLIC SCHOOL

(Managed by Raju Educational Society)

(Registered Under 106/1980)

Devireddy Kodandarama Nagar,

NELLORE-4. (A. P.)

At last, we the people of Nellore are going to have a Public School Punely Residential in our district.

We are starting the Simhapuri Public School in a large area of 50 acres at 10th K. M. on Nellore - Podalakur road with a lush green complex, modern buildings, huge play - fields and facilities for swimming and horse riding.

As the construction of building is delayed this acedamic year, we are starting the School complex in beautiful and modern buildings in Journalists Colony.

Admissions are open for Classes I, II, III, IV, V & VI. Application forms along with prospectus can be had from the Manager, Simhapuri Public School No 8 MIGH Journalists Colony. A K. Nagar Nellore - 4 on payment of Rs. 10/-


| | |
|---|---|
| Last date for submission of filled in applications | 7-7-1981 |
| Entrance Test | 9-7-1981 |
| Interviews & Finalination of admissions | 10-7-1981 |
| Commencement of Classes | 15-7-1981 |

M S RAJU M. A., B. Sc.,
EXECUTIVE SECRETARY AND CORRESPONDENT
RAJU EDUCATIONAL SOCIETY, NELLORE.

నెల్లూరులో విజయమహల్ ప్రక్కన

12-6-1981 తేది నుండి

నెల్లూరు ఎ. ఎస్. పి.
శ్రీ యం. భాస్కరయ్య I. P. S. గారిచే
బ్రహ్మాండమైన ప్రారంభం




ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

వీనస్ సర్కస్

12-6-81 సాయంత్రం 7 గంటలకు ఒకేఆట 13-6-81 నుండి రోజుకు
2 ఆటలు శని, ఆదివారాలు 3 ఆటలు

మ॥ 3-30 సా॥ 6-30 రాత్రి 9-30 గంటలకు

రేట్లు: డి సి 6-50 I క్లాస్ 5.00 II క్లాస్ 3-50
గ్యాలరీ పెద్దలకు 2.00 పిల్లలు, స్త్రీలకు 1-50

ఇంద్రవల్లి సంఘటన మనకు మేల్కొల్పవుతుందా?

# బలహీనుల మీదనా తుపాకి గురిపెట్టవలసింది?

ఇంద్రవల్లి పేరొత్తగానే కాపలేరు హైమండార్ఫ్ రచ్చాక్ మరొకటి గుర్తు వచ్చి స్థితి చల్లబడుతుంది.

ఆదిలాబాద్ అడవుల్లోని గోండ్లకు సానుభూతిగా, ఇంద్రవల్లి దురంతాన్ని ఖండిస్తూ రైతుకూలీసంఘంవారి వాలంటీర్లు పాడుతూ హైదరాబాద్ నగరంలోని పబ్లిక్ గార్డెన్సులో బైఠాయించారు.

అడవుల్లోనివారికి అధికార్లు అన్యాయం ప్రవర్తన బాధాకరమైతే, ఊళ్ళోనివారికి మండేది బాధాకరమైనవి. రెండు శక్తులే నిజమే.

"ఏదిరాజ్యంలో ఈరాజ్యం ఈమ రాజ్యం" అని కార్యకర్తల బృందాలు గొంతెత్తి, జనం అనుకృతితో విన్నారు.

ఇది ఎవరిరాజ్యంకాదు, మనరాజ్యం అని అంటరికీతల ఆపించడం మన కర్తవ్యం. ఈరాజ్యంలో తిరుగుబోతువున్నవాళ్ళున్నా రని హైమండార్ఫ్ రిపోర్ట్ ద్వారా అట విజాతిగోండ్లకు తెలిసింది. (పైగా పాయలు గోండ్లుతెంపబడితే, పరిశీలన చేసి హైమండార్ఫ్ వచ్చినారు) ఆ తర్వాత వారి పరిస్థితి మెరుగైనది. మళ్ళీ వరిస్థితి విషమించేసరికి, రైతుకూలీ సంఘం జనం, రాడికల్ యువజన సంఘం విద్యార్థి సంఘం, రాడికల్ విద్యార్థి సంఘాల విద్యార్థులు (ఆ ఆదివాసి కులసంఘాలు, వారిపై సానుభూతిగల ఇతర పార్టీవిద్యార్థులు) కలిసివచ్చారు. కొత్తకొత్తగా వదివిదిసి ఒక ఉద్యమమే సాగింది. పోదలచాలువ, కిరాతకార్య మధ్యలో ప్రక్కనున్న కరీంనగర్ జిల్లాలోని కొన్నితాలూకాలలో, లేకుంటే పాట లెక్కడనుంచివస్తాయి!

ఇక, మన కర్తవ్యం! ఒక గోండ్ బాధ వడితే మనం బాధపడినామనుకోండి. ఒక

చుండి జగన్నాథ్నం

గోండ్ ప్రాణంపోతే మన ప్రాణాలు పోయినట్లే అనుకోండి. ఇటువంటి భావనతో మనం నడుచుకోవాలి. మనరాజ్యాన్ని వదిలి చుకోవాలి.

మన రాజ్యంలో మనం బుద్ధిపూర్వకంగానే కొందరికి తుపాకులిచ్చాము ఎందుకు? బలహీనులను కాపాడి వారిపై దౌర్జన్యాలను జరిపేవారిపై అవసరమైతే కాల్పులు జరపమన్నాము.

అంతేగాని, బలహీనుల పరంగా చట్టాలు చేసి, వాటిని అమలు జరిపించలేని విషమ పరిస్థితి వచ్చేవరకూ ఆగి, ఇక భరించలేక ఆ బలహీనులు రైతుకూలీ సంఘం పక్షమై సన్నాహాలు దిగితే, వారిపైననా తుపాకు లెక్కుపెట్టేది! తేపుగ్గా వుండిక ఫు! అంతా తల్లక్రిందులైయుంది. మళ్ళీ సీదా కావలె.

మనపరంపరం తెలిసి గోండ్లకు న్యాయం కలిగించవలె. వారికీ, మనకీ, అందరికీ ఈరాజ్యం.

ఇప్పుడు జరిగిన దురంతానికి అందరం బాధ్యులమే. అందువలన, పరిస్థితి వి చక్కదిద్దడానికి అందరం బాధ్యత వహించవలె.

○ ○ ○

బాంగ్లాదేశ్ ఎవరి వశమవుతుందికి?– అనేసమస్యకు సమాధానం ఈ పత్రిక అందేలోపల తెలిసిపోతుంది.

ఏళ్ళోళ్ళవన రిక్షేవాల్ జియా అధికారాన్ని కవచ్చి ప్రెసిడెంట్ అయిదో, ఆ క్రోవన పదవినేకాక శరీరాన్నే విసర్జించవలసి వచ్చింది ఇప్పటికి ఎనిమిది ధ్వజాలెగిరి నవి. ముజీబ్ హత్యానంతరం అన్నింటిలోను జియాఉండెను. ఇకజీ కిందుమీదు చేయవలెనవి జరిగిన ప్రయత్నాలు విచలమై గద్దెభద్రంగా ఈయనకే చిక్కింది.

ఈయనతర్వాత వారెవరైనా, మనకు బాంగ్లాదేశ్‌లో రాగలపేచీలు పెద్దవిగారాదు. ఇదివరకే అల్పాటం అధికంగా జరిగింది. అది వర్ధిల్లుతున్నది. ఇక ముందుకూడామనకు

—కొరవ 12 పేజీలో

# మాట కచేరీ

గోష్ఠి

## మా ఊళ్లో పంచాయితీ ఎన్నికలు

మా ఊళ్లో యేటా పోలేరమ్మ జాతర జరుగుతుంది. ఈసారి పంచాయితీ ఎన్నికలు జరిగాయి, రెండింటి కొకసారితారా జాగా ఎరిగిన వారంటారూ. పంచాయితీ ఎన్నికలే మేలు అని! మావూళ్ళో పంచాయితీ ఎన్నికలంత జోరుగా దారుగా పోలేరమ్మజాతర ఎప్పుడూ జరగలేదట. ఎందువల్లనండీ- జాతరైతే ఒకరోజు, మహా అయితే రెండ్రోజులు. అదే పంచాయితీ ఎన్నికలైతేనా- రోజూ జాతరే! కాబట్టి "పాలూ మీగడతిన్నా, పోలేరమ్మ జాతర తిన్నా, ఎంత రుచి ఎంతరుచి, పంచాయితెన్నికలెంతరుచిరా!"

మావూళ్లో ఒక సారాయి పీపా వున్నాడు. తల్లిదండ్రులు వారికి పెట్టుగోని పెట్టుకున్న నామధేయమేమోగాని. తెలిసినవాళ్ళూ తెలియనివాళ్ళూ వాణ్ణి 'పీపా' అని పిలుస్తుంటారు. ఆ పేరుతో పిలిస్తే తప్ప వాడు కన్నెత్తికూడా చూడడు. సారాయంగట్లోనే పుట్టి పెరుగుతూ అక్కడే దిన దిన ప్రవర్ధమానమౌతున్న మా 'పీపా' అంటాడూ- నేనపుట్టి సీసాపట్టినతర్వాత యీవూళ్లో యింత సారాయి పారటం నేనెరగను బాబో అని ఆనందంతో గుండెలు బాదుకున్నాడు. వాడికొకరోజు పొద్దున్నే ఒక ధర్మసందేహం కల్గి, మా తెలుగు పండితుడింటికివెళ్ళి ఆయన సంధ్యావందనాదులు పూర్తిచేసుకొని వచ్చేదాకా కాచుకొని, వెలుపలికిరాగానే, 'అయ్యా, ఈ పంచాయితీ ఎలక్షన్లు నెలనెలావచ్చే ఉపాయమేదైనా పుందేమో పంచాంగంలో చూసి చెప్పండ'ని తగులుకొన్నారు.

రాక ముత్తాతల కాలంనుంచి మావూళ్లో ఒక ధర్మాత్ముడు చలివేంద్రపెట్టి పీళ్ళు మజ్జిగ కలిపి వుంచిందా పోస్తుండేవారు. ఈ ఎండాకాలంలోనూ ఆ వాడు పరికారం ఆయన చలివేంద్ర పెట్టి దారుగాని, అవాతులకు ఒక్కడైనాపోలేదట్టు! 'దప్పిగొన్నట్టివారికా దప్పిదీర్ప సలిలపూరము హితవో సారాయి హితవో' అన్నట్లు. అందరికీ ఒకేదారి. ఆర్కోవర్సీర్ ల సారాయంగడి.

నర్పంచ్ పదవికి ఇద్దరు పోటీ కున్నారు. ఇద్దరూ హేమాహేమీలే. పదేళ్ళక్రిముందు మావూళ్లో చాలామందికి వాళ్ళెవరో, వాళ్ల కథాకమామీషేమిటో తెలియదు. అందుకారణం అప్పటికి వాళ్ళిద్దరికీ కథాలేదు, కమామీషూలేదు. ఐతే ఈ పదేళ్ళలో వాళ్ళు అడ్డంవచ్చిన ప్రతి వ్యాపారమూ నిరాఘాటంగా చేసి తెల్లగానేకాక నల్లగా కూడా తెగ బలిసిపోయారు. ఒకాయన సారాయి కాకాడు; ఇంకొకాయన నోట్లు మార్చాడు. ఒకాయన దొంగ వ్యాపారం చేశాడు; ఇంకొకాయన లాట్రీలు నడిపారు. ఒకాయన బ్రాందీషాపు పెట్టాడు, ఇంకొకాయన చందాలు వసూలు చేశాడు. ఒకాయన హోటళ్ళు తెరిచాడు, ఇంకొకాయన తుపాను కాంట్రాక్టులు చేశాడు. మొత్తమ్మీద ఈ పదేళ్ళలో ఇద్దరూ అన్నిటా నీవానేనా అన్నట్లు పోటీపడ్డారు. ఈలోగా అసెంబ్లీ ఎలక్షన్లొచ్చాయి. ఇద్దరూ చెరొకరికి 'చందా'లిచ్చారు. అంతటితో

—కొరవ 12వ పేజీలో

## ప్రకటన

తక్కువ వసతి | సీట్లుపరిమితం

శ్రీ కస్తూరిదేవి ఇంగ్లీషు మీడియమ్ ఎలిమెంటరీ స్కూలు

దర్గామిట్ట, నెల్లూరు - 3.

పాఠశాల జూలై రెండవ వారము ప్రారంభించబడును. 1వ తరగతినుండి 3వ తరగతి వరకు శిక్షణ యివ్వబడును.

వివరములకు :

కరస్పాండెంటు,
శ్రీ కస్తూరిదేవి బాలికోన్నత పాఠశాల,
దర్గామిట్ట - నెల్లూరు.


## కెల్వినేటర్

రెఫ్రిజిరేటర్లు

AVAILABLE IN 5 SIZES

NELLORE DIST. STOCKISTS

SALES & SERVICE

## సాయినాథన్ & కంపెని

ట్రంకురోడ్డు- నెల్లూరు ఫోన్ : 78

INTRODUCING INDIA'S

MOST EXPORTED REFRIGERATOR

TROPICANA






టింకూ లాంటి బాబు మీకూ వుంటే

రిగల్ కావలసిందేమరి!

ఇండియాలో అత్యధిక శక్తిగల డిటర్జెంట్ బట్టల సబ్బు.

# ఆరు పంచాయితీలకు ఆడవాళ్ల పెత్తనం!

మరికొన్ని పంచాయితీ ఎన్నికల ముచ్చట్లు చెప్పుకోవలసిఉంది. గతవారం తర్లిన ఒక పెద్దతప్పు సవరించుకోవాలి. వెంకటగిరి పంచాయితీలో ఓడిపోయిన అభ్యర్థి ఎం. ఏ. ఏ. హెచ్. రి. బొందిత రామమూర్తి శ్రీ హాయరాము అని పోయినవారం రాశాము. అది పొరపాటు. వెంకటగిరి పంచాయితీలో చరిత్రాత్మకంగా ఓడిపోయింది కుమార్ రాజా శ్రీరాం ప్రసాద్ మహేంద్ర. ఈ తప్పుకు పాఠకులు మన్నించాలి.

జిల్లాలోని 928 పంచాయితీలలో 11 లక్షల 25 వేల మంది ఓటర్లుంటే, వారిలో దాదాపు సగంమంది ఆడవాళ్లున్నారు. అనాథదామాషా ప్రకారం ఆడవాళ్లకూ కూడా రిజర్వేషన్లిస్తే కోటాలింగా రాసేసుకోండి; వస్తెగిస్తే జిల్లాలో హెచ్చు తక్కువ 450 పంచాయితీలను ఆడవాళ్లకు కేటాయించాల్సివుంటుందేమో! ఇప్పుడు హరిజన గిరిజనులకు ప్రత్యేకించినట్టే, కొన్నాళ్ళకు కాకపోతే కొన్నేళ్ళకు ఆడవాళ్ళకు కూడా పంచాయితీల్లో భాగం పంచియివ్వవలసివస్తుందేమో!

పంచాయితీ
ఎన్నికల ముచ్చట్లు

భాగం పంచివ్వకపోయినా 928 పంచాయితీలలో ఆరువాళ్ళకు అరంటే ఆరే పంచాయితీల స్వరాజ్యం మాత్రం దారుణం. సమితికొక్కటి కెక్కన యిచ్చినా, వాళ్ళకు పదిహేను పంచాయితీలు వచ్చివుండేవి. అవి యిస్తే వాళ్ళేవరు; ఇప్పుడు అడిగేవాళ్ళేవరు!

సరే, ఈ వ్యర్థ ప్రసంగం అటుంచుదాం; తీరింది ఒరిగేది. ఒరిగేదీ ఏమీలేదు ఈసారి ఎన్నికల్లో ఇప్పటికి మాకు అందిన సమాచారాన్నిబట్టి ఆరు పంచాయితీలలో ఆడవాళ్ళు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. (మగవాళ్ళయితే 'సర్పంచ్' అంటాము; మరి ఆడవాళ్ళను "సర్పంచిణు"లన వచ్చునా అని ఒకాయన ధర్మసందేహం వెలిబుచ్చారు. ఆకాశవాణి, విజయవాడ కేంద్రానికి రాయమని చెప్పినాము)

ఈ 'సర్పంచిణు'లలో మొట్టమొదట చెప్పుకోవలసింది శ్రీమతి మేడికొండ రంగనాయకమ్మ. ఈమె నిజంగా రంగ 'నాయకమ్మే'! చవటపాళెం గ్రామకక్షం రణరంగనాయకమ్మ. ఈమె ప్రత్యర్థి. కె. వెంకృష్ణమ్మ. రంగనాయకమ్మ పోరాహోరీగా పోరాడి గెల్చి 'సబల' అనిపించింది.

—కొంవ 14 వ పేజిలో

# పంచాయితీలు-కొత్త సర్పంచ్‌లు

ఇందుకూరుపేట

అల్లీపురం: ఎం రఘురామరెడ్డి. బ్రహ్మదేవం - కొత్తపల్లి శ్రీనివాసులు, చింతోపు(హ)-సి హెచ్. పెంచలయ్య ఈదూరు-ఆర్. చంద్రారెడ్డి గంగపట్నం-కె వెంకురెడ్డి. గుడిపల్లిపాడు - పి. కృష్ణకుమార్. గుండ్లపాళెం-ఎ చంద్రశేఖర రెడ్డి. ఇందుకూరుపేట బిట్ 2-గునుపాటి సుబ్బరామరెడ్డి. ఇస్కపాళెం(హ) - ఇ గోవిందయ్య. కాకుపల్లె బిట్ 2 - యు. వెంకయ్య. కలివెంపాళెం - కె. గోపాల రెడ్డి. కొరుటూరు-పి మాధవరెడ్డి. కొత్తపాళెం - దువ్వూరు చంద్రశేఖరరెడ్డి. కోడూరుపాడు - ఎల్. సుబ్బారెడ్డి, కోడూరు-కె రవీంద్రనాథ్ రెడ్డి. కోవూరు పాళెం-టి శేషయ్య. కుడితిపాళెం - డి. మురళీకృష్ణారెడ్డి. లేబూరు బిట్-1- ఎం. కోటారెడ్డి. లేబూరు బిట్-2-కె రంగారెడ్డి మూచర్లవారిపాళెం (హ)- పి. వెంకటరమణయ్య.

మల్లికార్జునపురం(గి)- జి సుబ్బయ్య మండపం-డి. దశిణామూర్తి, మామిడిపూడి-ఎం. కృష్ణారెడ్డి. మొంగలదొరువు-బి. తిరుపాలయ్య. ముదివర్తిపాళెం-ఆర్. సుబ్రహ్మణ్యం, మైపాడు-డి రాధాకృష్ణారెడ్డి. వరసాపురం- బి యానాదయ్య. నారాయణరెడ్డిపేట-పి సుబ్బారావు నవలాకులతోట(గి)- సి హెచ్. చెంచయ్య నిడిముసలి(హ) - పి కోటయ్య. నరు

ఇందుకూరుపేట
బుచ్చిరెడ్డిపాళెం
నాయుడుపేట
ఉదయగిరి

కూరు-కె. శంకరరెడ్డి, నెల్లూరు బిట్ 1 (గి)-పి. నాగయ్య

పల్లిపాడు-పి. వేదాచలం, పేటూరు-టి శివకోటారెడ్డి పెద్దచెరుకూరు-సిహెచ్. శంకరరెడ్డి పొట్టెపాళెం-కె సురేష్‌రెడ్డి పోట్లపూడి - సిహెచ్. సుధీర్ రెడ్డి. పున్నూరు(గి) - వై. రమణయ్య, వడతాబోలూరు - పి. కోదండరామరెడ్డి, సోమరాజుపల్లి - సయ్యద్ గౌస్‌మొహిద్దీన్, సౌత్ ఆములూరు - సిహెచ్. రామానాయుడు, తాళ్ళపూడి-ఎం. వెంకటరమణారెడ్డి, తోటపల్లి(హ)-ఎం మస్తానయ్య. తోటపల్లిగూడూరు బిట్ 1-ఎ నారాయణరెడ్డి, తోటపల్లిగూడూరు బిట్-2 - కె. చంద్రశేఖరరెడ్డి, రాముడుపాళెం (గి)- సిహెచ్ రమణయ్య, రావూరు - ఎం. శ్రీనివాసులు, వావిలేటిపాడు - ఎస్. దోరేంద్రప్రసాద్. వరిగొండ-ఎస్. రాధాకృష్ణారెడ్డి. వరకవిపూడి-వి. వేణుగోపాలరెడ్డి, వల్లూరు-డి. రవిచంద్రారెడ్డి, వెంకన్నపాళెం-ఎం. వెంకటకృష్ణారెడ్డి, విలుకానిపల్లె(గి)-పి. వెంకయ్య, చిన్నచెరుకూరు (హ)-ఉయ్యాల యానాదయ్య, ఇందుకూరుపేటబిట్ 1-ఎస్ రమణయ్యనాయుడు కాకుపల్లె బిట్ 1-ఏ. ఈశ్వరరెడ్డి, గామరెక-ఇందుపూరు చంద్రశేఖరరెడ్డి.

చింతారెడ్డిపాళెంలో ప్యానెల్ ఖాళీ ఎత్తుకొనిపోవడంవల్ల ఎన్నిక నిల్చిపోయింది

బుచ్చి

అన్నారెడ్డిపాళెం - పులగం శివవెంకురెడ్డి అనంతవరం-సుంకర ఆదినారాయణ, అల్లూరు(గి) చలంచర్ల సుబ్బయ్య బీరంగుంట(హ) తొప్పలగడ్డ బాబూరావు ఇటిక్రిశగొల్లా-మర్రి సుందరరామయ్య, బుచ్చిరెడ్డిపాళెం-దొడ్ల అన్నారెడ్డి, చెల్లాయపాళెం(హ)-రొండ్ల వెంకయ్య, చెన్నవరప్పాడు- ముక్కాల కోటయ్య, చెన్నూరు - వి. ఆదిశేషయ్య, దగదర్తి-దామరమడుగు రమణయ్య, దామరమడుగు-ఎండి. గౌస్‌బాషా, దామవరం-వల్లెపాళ్ళ వెంకటస్వామి, దువ్వూరు-గడ్డం శంకరరెడ్డి. ఈస్ట్ గోగులపల్లె-తోటరెడ్డి రమణారెడ్డి. వెస్ట్ గోగులపల్లి-జొన్నవాడ సుబ్బారెడ్డి. గ్రద్దగుంట-గోళ్ళ రమణయ్య, గాంధీజనసంఘం(గి) - నెల్లూరు ఆదిశేషయ్య, ఇందుపూరు - మూకల పాటి గోపాలరెడ్డి, ఇనకపాళెం-ఏనుగు ఇంద్రి

—కొంవ 16 వ పేజిలో


# కొత్తది నల్లది శక్తిగలది సూపర్

ఆమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.

ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

National
సాంకేతిక నైపుణ్యం, జపాన్ కెరవు నేషనల్ వారిది.
నిర్మాత, ఇండో నేషనల్.

# కావలి పాల శీతల కేంద్రం నిరుపయోగంగా వుంది!

కావలి పాల శీతలకేంద్రం 'శీతలం' గా స్తయి ఘనీభవించి, మంచుగడ్డగా మారి పోయిందా అనిపిస్తున్నది. కావలి టౌనుకు రెండుమైళ్ళదూరంలో వున్న ఈ కేంద్రం, కావలి పరిసర పాల అవసరాలకు మాత్రం నూరామడల దూరంలో వుంటున్నది. చుట్టు ప్రక్కల పల్లెల నుండి నిత్యమూ వందలాది లీటర్ల పాలు ఈ కేంద్రానికి వస్తుంటాయి; కాని చిక్కెడు పాలు కూడా టౌనుకు సరఫరా చేయరు. వచ్చిన ప్రతి బొట్టూ, వ్యానుకెక్కించి విజయవాడకు పంపుతారు.

పాలకేంద్రం నిర్లక్ష్యాన్ని, నిరుపయోగాన్ని పాలవ్యాపారులు బాగా ఉపయోగించుకొంటున్నారు. నైకళ్ళ మైవన్ను. నీరు పోసే పాలనిస్తే పౌరులకు గతి. అసలవి ... గ్రాసాలో ... సేవ మహా ... ఒకటికి ముగ్గురు ... ఇన్ను పెట్టరున్నారు. కాని, వారికి ... ఆరోగ్యరక్షణకిప్పు. ప్రజా ... వట్టించుకోరు.

... సంవత్సరం క్రితం కావలి లైన్ క్లబ్ ... ఒక పాలబూతు పెట్టింది. ... ఒక వర్తకుల్యోగి ... పాలసరఫరా చూసేవారు. అయితే ... కేంద్రం మేనేజరు లేకపోవడంతో ప్రాసెసింగ్ సూపర్ వైజరుగారు దొడ్డ మనసు చేసుకుని ఆ వుద్యోగిని కాస్త ఊరట కలిగారు. అస్థానంలో వచ్చిన కమిషనర్ ... కేంద్రం ... మీద శ్రద్ధ ఎక్కువై, పాలబదులు నీళ్ళనే జాస్తిగా వాడడంతో, ఆ బూతు కాస్త మూతపడింది.

ఈ ప్రాసెసింగ్ సూపర్ వైజర్ గారి ... పాలబూతువరకే పరిమితం కావడంలేదు. కేంద్రంలో అయినమాటే ...

## జిల్లావార్తలు

శీతాకాలం కావడంవల్ల క్యాన్లకు క్యాన్లు పాలు మాయమవుతున్నాయట; అయినవారు వచ్చిన హోటళ్ళకే పాలుపోస్తున్నారనే ఫిర్యాదులు కూడా వున్నాయి. డూప్లికేటు రసీదులు సృష్టికూడా సజావుగా జరిగిపోతున్నదట.

ఈ డూప్లికేట్ రసీదులు కొన్ని చేజిక్కించుకొని నెల్లూరు డైరీ మేనేజర్ కు కూడా ఫిర్యాదు చేశారట. కొందరు వినియోగదారులు ... చర్యమాత్రం లేదు.

ఇదీ పరిస్థితి. పాలకేంద్రం ఇంత ఆటం దరగా, అస్తవ్యస్తంగా తయారైతే అడిగే గతిలేదు; అడిగినా జవాబిచ్చే దిక్కూలేదు. ఇతర ప్రాంతాల ఎన్ని అవసరాలున్నా, కనీసం టౌనులో పాల సరఫరా సక్రమంగా, ప్రజలకు ఉద్యోగులచేత జరిపిస్తే పౌరులకు ప్రయోజనం. లేకుంటే ఆ కేంద్రం వుండీ ఒకటే, లేకా ఒకటే.

### శ్రీహరికోట అభినందన

రోహిణీ రాకెట్ ప్రయోగంలో ప్రధాన పాత్ర వహించిన షార్ ఉద్యోగి శ్రీ ఎం. రావయ్యకు 8 తేది శ్రీహరికోటలో అభినందనసభ జరిగింది. ఈ రాకెట్ ప్రయోగంలో రావయ్యగారి కృషి చెప్పుకోదగింది కాబట్టి, షార్ యాజమాన్యం అతనకు వెయ్యి రూపాయల బహుమతి కూడా ఇచ్చింది.

ఈ సభను షార్ ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసింది; సంఘం ... అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. కె ... పాషా అధ్యక్షించారు. ఇప్పటి అధ్యక్షుడు శ్రీ డి. చంద్రశేఖరరావు రావయ్యకు పూలమాల వేసి సత్కరించారు.

అదిసరే. షార్ ఈజిల్లాలో వుందని మనం చంక లెగరేసుకోవడమేగాని. వారికి అక్కసైతే వున్నట్టులేదు. మొన్న రోహిణి ప్రయోగించినరోజున దేశంలోని పత్రికల

—కొరవ 14 వ పేజీలో


## కృతజ్ఞతాభివందనములు



2-6-81 తేది జరిగిన మా గ్రామ పంచాయితీ ఎన్నికలలో నన్ను సర్పంచ్‌గా గెలిపించిన ఓలేటి గ్రామ ఓటర్లకు నా గెలుపుకు కృషిచేసిన కార్యకర్తలకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు మా తరుపున విజయం సాధించిన పంచాయతీ సభ్యులకు నా అభినందనలు

వల్లూరు ఇందిరమ్మ,

ఓలేటి



## YUSUFF DRESSES

## యూసఫ్ డ్రెస్సెస్

19, జలగం వెంగళరావు బిల్డింగ్స్,
ట్రంక్ రోడ్ — నెల్లూరు.
ఫోన్ : 1896.

మావద్ద అన్నిరకములైన రెడీమేడ్ దుస్తులు, గౌన్లు, మాక్సీలు మిని ఫ్రాక్స్, ప్లైన్ లాన్, బాబా సూట్స్, అంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు సరిక్రొత్త రకములు, అధునాతన డిజైనులలో వివిధ వయస్సులలోని వారికి అందుబాటులో లభించును.

హోల్ సేల్ ధరలకుకూడా మావద్ద లభించును.

కిట్స్ లుంగీలు, మైలేడీ ట్రౌసియర్స్, నాయుడు హాలు ట్రౌసరీలు, ఫ్లక్స్ ఒ-ఫాయ్ ట్రౌసరీలు మా ప్రత్యేకత-

దయచేసి ఒకసారి విచ్చేయ ప్రార్థన.





# అభివందనములు



నేను గూడూరు సమితికి అధ్యక్షుడిగా
ఎన్నికయ్యేందుకు రాత్రింబవళ్ళు శ్రమించిన
నా మిత్రులు, అభిమానులు, ఓటర్లు,

ముఖ్యంగా మా నాయకుడు

## శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారికి

## నా కృతజ్ఞతాభివందనములు

-ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి

# అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల ఓటు!

★ యానాదిరెడ్డి ఓటమి స్వయంకృతాపరాధం!

★ శ్రీనివాసులురెడ్డి 'గాలి' స్వంత సమితిలో వీచలేదు!

★ ఆరు సీట్లొచ్చిన జనార్ధనరెడ్డి గూడూరులో అప్రతిష్ఠపాలయ్యాడు!

★ పంచాయితీలో పరాభవంచేసినా రాజాలను సమితిలో ఆదరించారు!

సమితి ఎన్నికలు ప్రశాంతంగా జరిగిపోయాయి. పంచాయితీ ఎన్నికలలోనైనా రభసలు రావచ్చు. అనేక ఆవేశాలు ద్వేషాలు పెరిగాయి కాని, సమితి ఎన్నికలు సందడి లేకుండా సాగిపోయాయి. పోలింగు రోజు నాయుడుపేట, కోటంగు రోజు కోటలో తప్ప, ఇంకెక్కడా చెప్పుకోదగిన దుష్సంఘటనలు లేవు. ఇలాగా పంచాయతీ ఎన్నికలలో పైపన్ని ఓట్లు, సమితి ఎన్నికల్లో స్వతంత్రులైనా కొన్ని సందర్భాలలో పొరపాటు పడతారేమోగాని, రాజకీయ ఓటరు మాత్రం పొరపాటు పడకుండా సరి అతి పంచారు. అతని చేతిలో ప్రజాస్వామ్యానికి, దేశానికి భద్రత వుందని సందేహం లేదు. ఇప్పుడు పంచాయితీ సమితి ఎన్నికలలో కూడా ఓటరు ఎంతో విజ్ఞతను ప్రదర్శించారు; నిర్మొగమాటంగా వ్యవహరించారు; నీతిగా ప్రవర్తించారు.

## సమితి ఎన్నికలు : సమీక్ష

కలలో పోల్ కాలేదు. ఆ ఆసక్తి, ఆ ఉత్సాహం, ఆ శ్రద్ధ ఇందులో లేకపోవడమే అందుకు కారణం కావచ్చు అది సహజం. వారం రోజులలోగా రెండు ఎన్నికలంటే అది కార్యకర్తలను, ఓటర్లను పరీక్షకు గురిచేయడమే అవుతుంది.

ఈ రోజుల్లో ఎన్నిక ఫలితాలంటే ఆశ్చర్యాలు, ఆశాభంగాలు తప్పడంలేదు. ఓటర్లు ఇదివరకటివలె అజ్ఞానులు, అమాయకులు, గొర్రెలు కాదు. అభ్యర్థుల మంచి చెడ్డలను రాజకీయ తదితర పరిస్థితులను అన్ని కోణాలనుండి నిశితంగా పరిశీలించి, నిష్పాక్షికమైన తీర్పునిస్తున్నారు న్యాయ

సమితి ఫలితాలను పరిశీలిస్తే ఏకైక సిద్ధాంతంమీద అన్నిసమితుల్లో ఒకటిగా ఓటింగు జరగలేదనిపిస్తుంది. పార్టీలేదు, సిద్ధాంతంలేదు, విధానాలేవు కేవలం వ్యక్తులను, ఆయా సమితుల్లోని పరిస్థితులను పరిగణనకు తీసుకొని ఓటర్లు విచక్షణతో తమ తీర్పునిచ్చారు. అందరూ ఇందిరాగాంధీ బొమ్మను తగిలించుకొన్నారుకాని, ఓటరు అది గమనించినట్లు లేదు. పార్టీనే కాదు, నాయకులను కూడా ఓటర్లు లెక్కచేయలేదు. గూడూరు డివిజన్‌లోని నాలుగు సమితుల్లో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అభ్యర్థులకు అఖండ విజయం చేకూర్చిన ఓటర్లు, ఆయన స్వంత నియోజకవర్గానికి చెందిన వెంకటగిరి సమితిలో ఆయన అభ్యర్థిని పరిపేతలో ఓడించారంటే ఏమనుకోవాలి? జనార్ధనరెడ్డికి ఆరు సమితుల్లో తన అభ్యర్థులను గెలిపించుకున్నానని చెప్పుకునే అవకాశం కల్గించిన ఓటర్లు, ఆయన ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న గూడూరు సమితిలో ఆయన అభ్యర్థికి పరాజయం చేకూర్చారంటే ఏమనుకోవాలి? ఒక్క శ్రీనివాసులురెడ్డేకాదు, పెళ్ల వెంకటసుబ్బయ్య, పి. వి. శేషారెడ్డి, డాక్టర్ సుందరరామురెడ్డి, వెంకయ్యనాయుడు, పత్రా ప్రకాశరావుగారలు తమ అభ్యర్థులను గెలిపించుకోలేక విఫలులైనారంటే ఏమని చెప్పుకోవాలి? అట్లనే రాపూరు ఎం. ఎల్. ఎ. వెంకటరత్నంగారి అభ్యర్థులు యిద్దరినీ ఓడించగా ఆయనకు ఆమోదించి గెలిపించారంటే, బుచ్చిసమితిలో అనుమానం అనుకున్న అల్లూరు శాసనసభ్యుడు సుందరరామయ్య తన అభ్యర్థికి ఏడు వేల మెజారిటీతో అపూర్వ విజయం చేకూర్చారంటే ఏం భాష్యం చెప్పుకోవాలి? ఇంకా విచిత్రం. యానాదిరెడ్డి శాసనసభ్యత్వాన్నుంచి దిగజారి సమితిని చేబట్టిస్తే, అదీ అందకుండా చేసిన ఓటర్ల మనస్తత్వాన్ని ఎట్లా అర్థం చేసుకోవాలి? వెంకటగిరి పంచాయతీలో అవమానించిన రాజాగారలను సమితిలో ఆదరించడాన్ని ఏమంటారు? ఓటర్ల తీర్పు ఆ అభ్యర్థిని బట్టి, ఆయన్ను బలపరచే శాసనసభ్యులు తదితరులను బట్టి, ఆ సమితిలోని పరిస్థితిని బట్టి వున్నదే కాని, అన్నిటికీ ఒకసూత్రం అన్వయించలేదు.

పంచాయతీల సంఖ్యను బట్టే సమితి అభ్యర్థుల గెలుపు ఓటముల వుండగలవని వూహించాము. అదికూడా పూర్తిగా సరైన అంచనా కాదని రుజువైంది. ఉదాహరణకు వింజమూరులో కొండనాయుడుకి, కావలిలో యానాదిరెడ్డికి, వెంకటగిరిలో శ్రీనివాసులురెడ్డికి ఎక్కువ పంచాయతీలు లొచ్చాయి. యానాదిరెడ్డిగారైతే తనను బలపరుస్తున్న అభ్యర్థుల పేర్లను ప్రకటించి పత్రికలో ఒక దణ్ణం కూడా పెట్టారు. కాని ఈ మూడు సమితుల ఫలితాలు భిన్నంగా వున్నాయి, పొదలకూరు, రాపూరు, గూడూరులలో ఒకటి రెండు అటు ఇటుగా ఇరువర్గాలకు పంచాయతీలు సమానంగా వచ్చాయి. అంటే సమితి ఓట్లు కూడా నువ్వానేనా అన్నట్లుగా పడివుండాలి కాని ఆ విధంగా జరగలేదు. పొదలకూరులో 7 వేలతో లక్ష్మయ్యనాయుడు, గూడూరులో నాలుగువేలతో శ్రీనివాసులురెడ్డి గెలుపులో ఆ తీవ్రత ప్రతిబింబించలేదు కోవూరు, ఇందుకూరుపేట, వెంకటాచలంలలో పంచాయతీ ఫలితాలకు, సమితి ఫలితాలు అనుగుణంగా వున్నాయి. ఇంకా చెప్పాలంటే వెనుకటి రెండు సమితుల్లో పంచాయతీలకు అతీతమైన ధోరణిలో సమితికే ఓటు వేశారు. అంటే ఓటర్లు పంచాయతీ స్థాయిని, సమితి

—తరువాయి 11 పేజీలో


* కృతజ్ఞతాంజలి *



నేను రాపూరు పంచాయితీ సమితి అధ్యక్షుడుగా ఎన్నికయ్యేందుకు అహరహం కృషి చేసిన మా శాసనసభ్యుడు నువ్వుల వెంకటరత్నంనాయుడు, మిత్రులు, ఓటరు మహాశయులకు హృదయపూర్వక కృతజ్ఞతాంజలి ఘటిస్తున్నాను

—పాపకన్ను రాజశేఖర రెడ్డి
వేపినాపి

# సమితిఎన్నికలు : ఘర్షణలు

(8వ పేజీ కొరవ)

ఏమైనా, ఇది జరగవలసినదికాదు. ఇరు వర్గాలలో ఎవరుకాని విజ్ఞతగా వ్యవహరించివున్నా ఈపరిస్థితి ఏర్పడివుండేది కాదు. ఈ సంఘటనతో ర్యాత పోలీసులు పదిహేను మందిని అరెస్టుచేశారు.

• • •

పోలింగురోజున నాయుడు పేటలో మరొక చిన్నసంఘటన. నాయుడుపేట డాక్టరు శ్రీ వి.ఆనందమూర్తి హైస్కూల్ పోలింగ్ కేంద్రం నుంచి వెళ్ళేటప్పుడు పోలింగ్ బూత్ కు వచ్చి పోతున్నారట. మధ్యదారిలో చదలవాడ కృష్ణమూర్తి, అతనిమనుషులు డాక్టర్ను అటకాయించి, విచక్షణంగా కొట్టారట. పాపం ఆయన ఆరెస్పాంకు క్రిందపడి పోయారట. ఈ లోగా కార్యాలయంగా ఎ.ఎస్.ఐ. అదారిన వెళ్తూ, ఈ గలాటా చూచి జీపు ఆపడం అప్పటికేవాళ్ళు పరిగెత్తిపోయారట. ఎ.ఎస్.ఐ. ఆనందమూర్తిని హాస్పిటల్ లో చేర్పించారట.

ఆనందమూర్తి నాయుడుపేటలో ప్రజాభిమానం చూరగొన్న డాక్టరు. పదిలేదురుకు శేసి వర్గనీగం వ్యక్తులు, పంచాయితీ. ఆయన సమితి ఎన్నికల్లో శ్రీ ఎం. వి. రాఘవరెడ్డికి పనిచేశారట. అక్కసుతో కృష్ణమూర్తిముఠా ఆయనమీద దౌర్జన్యం జరిపినట్లున్నారు. కృష్ణమూర్తి పైగె రాలను అర్ధరాత్రి అరెస్టుచేసి బెయిల్ మీద విడుదలచేశారట. కొత్తసర్పంచ్ కి జరిగిన మర్యాదేనా ఇది!

ఈ సంఘటనకు ముందు కూడా ఊళ్లో కొంత ఉద్రిక్తత ఏర్పడింది. పార్లమెంట్ సభ్యుడు శ్రీ గౌస్ మొహిద్దీన్, అభ్యర్థి శ్రీ సి. వి. ఆర్. గోపాలరెడ్డి కార్లను ప్రత్యర్థులు తగలబెట్టారట.

ఇదికాక, పోలింగ్ రోజున చిల్లకూరులో రెండువర్గాల వాళ్ళు రువ్వుకోవడం, పోలీసుల గాలిలో కాల్పులతో పరిస్థితి సద్దుమణగడం జరిగాయి. ఇంతకు మించి గొడవలేమీ లేవు. ★

## సమితి ఫలితాలు

(8వ పేజీ కొరవ)

నాయుడుపేటలో వేనాటి మల్లారెడ్డి విజయం అనుకున్నదే. ఒకే వర్గంలో ఇద్దరు అభ్యర్థులైతే ఎంతనష్టమో ఇప్పుడైనా తెలుసుకోండి. నాయుడుపేట కాంగ్రెస్ సభ్యులు రెండు సమితులను కోల్పోయారు.

ఓటర్ల తీరులు విచిత్రంగానే వుంటాయి. నాయుడుపేట పంచాయితీని జనార్ధనరెడ్డికిచ్చారు. సమితిని శ్రీనివాసులు రెడ్డికి కట్టబెట్టారు. వెంకటగిరి పంచాయితీని శ్రీనివాసులరెడ్డి కిచ్చారు, సమితిని రాజాలకు. అంటే జనార్ధనరెడ్డికి దత్తం చేశారు.

కోట నల్లపరెడ్డివారి కోటే అయింది. అయితే మెజారిటీ ఆ ఘనతకు తగినట్లుగా లేదు (13 వేలు).

పై నాలుగు సమితుల ఓటర్ల ముక్తకంఠంతో శ్రీనివాసులు అన్నారు.

## వెంకటగిరి రాజాల పరువు నిలిచింది!

పంచాయితీ ఓటమితో మద్రాసుకు పరారైపోయిన రాజాలను పిల్చుకొచ్చి సమితిని చేతికిచ్చి ఆదరించారు, గౌరవించారు వెంకటగిరి సమితి ప్రజలు. వారి ఔదార్యం కొనియాడదగిందే.

వెంకటగిరి విజయం వ్యక్తిగతంగా ఓబేపల్లిదేనని మా అభిప్రాయం. ఆయన సద్గుణవంతుడు, పెద్దమనిషి. వాటిని పల్లెలు గుర్తించారు, సత్కరించారు. తమ అభ్యర్థి బలహీనతను గుర్తించిన వెంకటస్వామిరెడ్డి వర్గీయులు తమకు కాకుంటే ఓబేపల్లికి వెయ్యమన్నారట. అంతవరకైనా మంచిపని చేశారు. ★

## 8 వ పేజీ కొరవ

రింటట. ఏదో టాక్సీ వచ్చి గుద్దేసింది. అంతే, అక్కడికక్కడే చచ్చిపోయింది.

ఈమె శ్రీ ప్రభావతి ... మరుపూరు కోదండరామరెడ్డిగారి మొదటి భార్య.

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు పుట్టి | 18 | 1300.00 |
| ఐ. ఆర్. 20 | ,, | 1200.00 |
| సన్నాలు | ,, | 1150.00 |
| వేరుశనగకాయ | 10 కి | 41.00 |

★

IN THE COURT OF THE ADDL DISTRICT MUNSIF-NELLORE.

I. A. Nos. 476,477 & 478/1981 O. S. 282 of 1981

1. P. Jesudoss for himself and on behalf of the first group members of Lone - Star Telugu Baptist church. -Plaintiff:

And

1. Enamala Samuel Victor for himself and on behalf of the second group members of Lone-Star Telugu Baptist Church.
2. Rayapu Israel for himself and on behelf of the third group members of Lone-Star Telugu Baptist Church -Defendants

Please take notice that the plaintiff filed three petitions in the above suit under Order I Rule 8, C. P. C. to grant permission to file the Suit.

1. Representing plaintiff for himself and on behalf of the first group members of Lone-Star Telugu Baptist Church.
2. And to file the suit against 1st defendant for himself and on behalf of Second group members of Loan-Star Telugu Baptist Church.
3. And to file the Suit against 2nd defrndant for himself and on behalf of third group members of Loan-Star Telugu Baptist Church

The said three petitions stands posted to 20-6-81 If anybody have got any objection the objectors may appear on that day at 11 a. m and state their objections, otherwise the matter will be decided exparte.

G. AUDISESHA REDDY,
C. SUNDARARAMI REDDY
Advocates for Petitioners.


- కావలెను -

నెల్లూరు, కడప జిల్లాలో మా ట్రాక్టర్లు, మోటారు సైకిళ్ళను అమ్ముటకు సేల్స్ రెప్రెజెంటేటివ్‌లు కావలెను.
'రూరల్ మార్కెటింగ్' లో ఎక్స్పీరియన్స్ కలవారు దరఖాస్తు చేయవలెను.

నెల్లూరు మోటార్స్

పాలిటెక్నిక్ ఎదురుగా - నెల్లూరు-524 005.

శ్రీ సామంతు సుబ్బారెడ్డిగారు

బుచ్చి మండలాధిపులుగా ఎన్నికైన శుభసందర్భాన

నా ప్రమోదాభినందనలు

-పురిణి కోదండరామయ్య,

పురిణి.

కృతజ్ఞతలు



రాపూరు తాలూకా పీరంపల్లి గ్రామపంచాయితీ ఎన్నికలలో 1000 ఓట్లమెజారిటీతో నన్ను సర్పంచ్ గా ఎన్నుకొన్నందుకు ఓటర్లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. పంచాయితీ అభివృద్ధికి, పేద సాదల పురోభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను.

వల్లూరు బాస్కర రెడ్డి,
సర్పంచ్, పీరంపల్లి.




అన్నిరకాల జిహ్వలకు
అనువైన భోజనం
మీకు మిత్రులతో ఒకేఒక
చోట దొరుకుతుంది-

హోటల్ నవయుగ

# ఆనం భక్తవత్సలు రెడ్డి అత్యధిక మెజారిటీ సాధించాడు!

సమితి ఎన్నికలపర్వం 9 తేదీతో ముగిసింది; సమితిరాజాలు అవిర్భవించారు. ఇక పల్లాలెక్కే తరువాయి. ఈ ఎన్నికలలో 'రాజకీయాలు'ను అటుంచి ఓట్లలెక్కలను మాత్రం ముచ్చటించుకొందాం.

జిల్లాలో మొత్తం మీద 11 లక్షలా 24 వేల 854 మంది ఓటర్లున్నారు. వీరిలో 8,01,109 ఓట్లు ఈ ఎన్నికలలో పోలయ్యాయి. అంటే 71.23 శాతం అన్నమాట.

సమితులవారీగా చూస్తే కోట 8 ప్రథమస్థానం.82 శాతం పోలింగు జరిగింది. కోవూరు లాస్ట్-56.3 శాతమే పోలయ్యాయి.

అత్యధికంమాటకొస్తే అత్యధిక మెజారిటీ శ్రీ ఆనం భక్తవత్సలురెడ్డిగారికే దక్కింది. ఆయనకు 18 వేల 581 ఓట్లు మెజారిటీ లభించింది. ఆత్మకూరు, శ్రీ గంగవరపు తిరుపతినాయుడికి చావుతప్పి కన్ను లొట్టపోయింది. ఆయనకొచ్చిన మెజారిటీ 719 ఓట్లుమాత్రమే.

సమితులవారీగా ఓట్లవివరాలివి:

## సమితులు - ఓట్ల వివరాలు

**కావలి:**

మొత్తం ఓట్లు 78,400- పోలయింది 57,941, చెడిపోయినవి-744 శాతం-74 పేమిరెడ్డిలక్ష్మీపతిరెడ్డి - 30,829; కలికియానాదిరెడ్డి- 26 368 మెజారిటీ; 4,461.

**వింజమూరు:**

మొత్తం ఓట్లు 80,122; పోలైనవి; 56 546; ఇన్వాలిడ్; 524 శాతం-70.

తొన్నలగడ్డ రామానాయుడు; 28,780; గొట్టిపాటి కొండపనాయుడు; 27,016; యందినమూలకొండారెడ్డి : 226, మెజారిటీ; 1,764

**ఉదయగిరి:-**

మొత్తం ఓట్లు; 78,922; పోలైనవి; 54 341; ఇన్వాలిడ్; 610. శాతం 69.9

ఎం. వి. నారాయణరెడ్డి- 27,081; తె. వి. ఆ రామిరెడ్డి- 23,531; టి వెంకటసుబ్బారాయ; 3,070; షేక్ సులాని; 48 మెజారిటీ; 3,550.

**బుచ్చిరెడ్డిపాలెం:**

మొత్తం ఓట్లు; 1,01,030. పోలైనవి; 81,028, ఇన్వాలిడ్: 1164. శాతం; 81. సామంతు సుబ్బారెడ్డి; 28 468, ఇక్కా వెంకారెడ్డి 17,146, మేరకూరు బాలకృష్ణారెడ్డి: 18 758 మెజారిటీ: 6 312.

**కోవూరు:**

మొత్తం ఓట్లు: 98 004, పోలైనవి; 55,195, చెడిపోయినవి; 896. శాతం: 56.3.

ఎల్లసిరి మోహనరావు-24,497, తలపం శ్రీనివాసులు-17,930, రావగిరి శ్రీనివాసులు-11,870 మెజారిటీ 6 567.

**ఇందుకూరుపేట:**

మొత్తం ఓట్లు: 85,197, పోలైనవి 61 839, ఇన్వాలిడ్: 1121; శాతం-72.

ఆనం భక్తవత్సలరెడ్డి-35 455 తె. మల్లారెడ్డి-16,874 ఎన్ రాధాకృష్ణారెడ్డి-7,168, దువ్వూరు మధాకరరెడ్డి-571. మెజారిటీ : 18,581.

**వెంకటాచలం**

మొత్తం ఓట్లు: 79 952. పోలైనవి: 58 690, చెడినవి.862 శాతం: 70

చేంతాటి బాలచెన్నయ్య- 32 534, ఉటుకూరు ఆదిమూర్తి- 22 694 మెజారిటీ 9 840

**పొదలకూరు**

మొత్తం ఓట్లు: 70,074; పోలైనవి: 51,188, ఇన్వాలిడ్: 203, శాతం : 73

కొమ్మి లక్ష్మయ్యనాయుడు- 28,761; కాకాణి రమణారెడ్డి- 21,719; టి. రాధాకృష్ణయ్య- 203 మెజారిటీ- 7,042

**ఆత్మకూరు**

మొత్తం: 78,088; పోలైనవి: 56 761; చెడినవి: 641; శాతం. 71.

గంగవరపు తిరుపతినాయుడు- 27,594; వి. వి. కృష్ణారెడ్డి: 26 875; ఆర్. అంకయ్య: 283; తొన్నలగడ్డ చిన్నయ్య: 256; దూబగుంట మల్లికార్జున్: 152. మెజారిటీ-719.

**రాపూరు:-**

మొత్తం ఓట్లు; 62 548; పోలైనవి: 48,487; ఇన్వాలిడ్;458; శాతం; 77

పి. రాజశేఖరరెడ్డి- 24 567: రావుల అంకయ్య- 23 467: మెజారిటీ-1,100

**వెంకటగిరి:**

మొత్తం ఓట్లు: 74,455; పోలైన ఓట్లు; 56 637, చెడిన ఓట్లు: 611. శాతం: 76.

ఓరేపల్లి వెంకటసుబ్బయ్య 30 982, చిట్టేటి వెంకటయ్య-20,179, అల్లం ఈశ్వరయ్య-4,865 మెజారిటీ-10,803

**గూడూరు:**

మొత్తం: 37 688 పోలైనవి: 30,204, చెడిపోయినవి: 284 శాతం: 80.4.

—కొరవ 11 వ పేజీలో

## అంజయ్య

(మొదటి పేజీ కొరవ)

స్వయంగా విమర్శించాడు. ఒకేసమితికి యిద్దరు అభ్యర్థులను కోషనేమకొని, బాహాటంగా ప్రకటనలు చేసినతరువాత క్రమశిక్షణ ఎలావుంటుంది? మంత్రులు ఎన్నికలలో పాల్గొనరాదని ముఖ్యమంత్రి చిత్తశుద్ధితోఅంటే అందరూరాజధానిలోనే వుండాలని ఎందుకు చెప్పలేక పోయ్యారు? ఏమైనా ఎన్నికల ప్రత్యమాఅంటూ మంచి పీక్కసమస్య. కరువుకాలకాలగొడవ తప్పిపోయింది. ఇందిరీరెడ్డికాల్పులు, బొగ్గగనిలో పమ్మెలు అన్నీ అడుగుపడ్డాయి. ఇంకా యీఎన్నికల ప్రహసనం నాలుగు మాసాలు సాగబోతువున్నది. సహకార సంస్థలకు జరిగితేగాని కార్యక్రమం పూర్తి కాదు. అమేరకు అంజయ్య తెలివిగానే ప్రవర్తించాడంటున్నారు. అసమ్మతివర్గం గొడవలు లేకుండాపోయాయిగదా!

○ ○ ○

మంత్రి మధాకరరావు ఎన్నికల విషయమై తనజిల్లా అదిలాబాద్ లో తనమాట వినడంలేదంటూ రాజీనామా యిచ్చాడు. వెంటనేతోచింది, వదలిపోతే పలకరించే దిక్కులేదని. లోగడ చెన్నారెడ్డి రాజీనామాస్తే ఎవరుమాట్లాడారుగనుక? అంజయ్య యింట్లో తిష్టవేసి రాజీనామాలేఖను వెనక్కి తీసుకునేవరకూ ఆయనకుశాంతి చిక్కలేదు. పరోక్షమంత్రి జగన్నాధరావును పిలిచి ముందు అక్షాగితం తెప్పిపెట్టమని ప్రాధేయపడినాడు. ఇంతవరకు బాగానే వున్నది. ఈవిషయం పత్రికలకు తెలిసి వచ్చేసరికి, సుధాకరరావు పిలిచి యిదంతా అబద్ధం అని ప్రకటనచేశారు. లోగడ బాగారెడ్డి యిలాగే మసాలా యాదవ్ల విషయంలోనూ, ఇందిరాగాంధి ఎన్నికల సందర్భంగానూ రాజీనామా యిచ్చి, తరువాత మానుకున్నారు. పదవి అంటే ఎలావదిచప్తారో చెప్పడానికి యిదొక మచ్చుతునకమాత్రమే. ★




శుభాకాంక్షలు

రాపూరు సమితి అధ్యక్షుడుగా ఎన్నికైన మా మిత్రుడు

శ్రీ పి. రాజశేఖర రెడ్డికి

మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము

వారి ఎన్నికకు అహర్నిశం కృషి జేసిన మా ప్రియతమ శాసన సభ్యుడు

శ్రీ నుప్పల వెంకటరత్నంనాయుడుగారికి

రాజశేఖరరెడ్డిగారికి విజయం చేకూర్చిన ఓటరు మహాశయులకు

మా కృతజ్ఞతాభివందనములు

గుడవాడు — మలిరెడ్డి జయరామ రెడ్డి



అందరికీ వందనాలు



ఇందుకూరుపేట సమితి అధ్యక్ష ఎన్నికలలో

-నన్నాశీర్వదించిన పెద్దలకు
-నాతో కలసి పనిచేసిన మిత్రులకు
-నా గెలుపుకు కృషిచేసిన కార్యకర్తలకు
-నన్ను ఉత్సాహపరచిన హితైషులకు
-నాకు అఖండ విజయం ప్రసాదించిన ఓటర్లకు

అందరికీ నా కృతజ్ఞతాభివందనాలు

-ఆనం భక్తవత్సలరెడ్డి,
ఇందుకూరుపేట సమితి అధ్యక్షుడు.

# గోపీచంద్ నవలను తెరకెక్కించబోతున్నారు!

గోపీచంద్ నవల 'గతించిన గతం'ను సినిమా తీయబోతున్నారని పత్రికల్లో చదివి ఆశ్చర్యపోయాను. సినిమాకు మంచి రచనలను ఎన్నుకునే నిర్మాతలు కూడా ఈ పరిశ్రమలో ఉన్నారా అని నా ఆశ్చర్యం.

ఆమధ్య ఏదో పత్రికలో పాఠకుల ప్రశ్నలకు సమాధానాలిచ్చే శీర్షికలో కాబోలు దాసరి నారాయణరావును ఒక పాఠకుడు అడిగారు "అయ్యా! నావద్ద మంచి నవలవుంది. మీరు తీస్తారా?" అని. ఇట్లా పాఠకులడగడం కద్దే; కాని అందుకు దాసరి ఇచ్చిన సమాధానం మాత్రం ఆశ్చర్యం కల్గించింది. 'ముందు మీ నవలను ఏదైనా పత్రికలో సీరియల్‌గా వేయించండి. సినిమాతీసే విషయం తర్వాత,' సరిగ్గా ఇవే మాటలు కాకపోయినా, దాసరి సమాధానంలోని భావం ఇది.

ఈ సమాధానాన్ని ఆషామాషీగా కొట్టి పారెయ్యటానికిలేదు. దాసరివంటి ప్రసిద్ధ దర్శకుడు చెప్పినమాట ఇదని మరచిపోకండి. ఆయన మాటలో చాలా అర్థం వుంది. ఈనాటి సినిమా పరిశ్రమ తీరు తెన్నులన్నీ అందులో ధ్వనిస్తాయి కూడా, ఏ కథను ఎన్నుకొని చిత్రం నిర్మించాలన్నది దాసరివంటి ప్రసిద్ధ దర్శకుడికే అంతుబట్టడంలేదన్నమాట. ఒక నవలను, లేదా ఒక కథను తనకు తానుగా అర్థం చేసుకొని, సినిమాగా దాని అర్హతానర్హతలను నిర్ధారించుకునే శక్తి, అవగాహన ఈనాటి దర్శకుడికి లేదన్నమాట. ఏదైనా పత్రికలో సీరియల్‌గా అచ్చయి, జనాదరణ పొందితే, ఆ నమ్మకంమీద దాన్ని తెరకెక్కించడానికి మాత్రమే మన దర్శకమ్మన్యులు ముందుకొస్తారన్నమాట. కథలోని సహజత్వంకాని, సామాజిక తత్వంకానీ దర్శకుడికి అవసరంలేదు; జనరంజకమైన కథ అయితే అది ఎటువంటి కథయినాసరే, తెరకెక్కించడానికి దర్శకుడు పూనుకొంటాడని దాసరి జవాబులో ధ్వనిస్తోంది.

ఇంతటి భావదారిద్ర్యం తెలుగు పరిశ్రమను రాజ్యం చేస్తున్న రోజుల్లో వాస్తవ జీవితదర్పణం అనతగిన గోపీచంద్ నవల తెరకెక్కబోతుందంటే ఆశ్చర్యమే కదా! లోగడ 'నమ్మినబంటు' అనే ఎద్దుల సినిమా తీసిన యార్లగడ్డ వెంకన్నచౌదరి గారు ఈ చిత్రం నిర్మించబోతున్నారట. దర్శకుడు కొమ్మినేని కృష్ణమూర్తి. కొత్త దర్శకుడుగా వున్నట్టుంది. ఈ చిత్రంలో మూరాల రంగారావు, గోపీచంద్ కుమారుడు, 'మాభూమి' హీరో సాయిచంద్ నటిస్తారట.

గోపీచంద్ గొప్ప కథకుడు మాత్రమే కాదు; దర్శకుడుకూడా. లక్ష్మమ్మ, ప్రియురాలు, వగైరా చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించాడు. జగ్గయ్యను తొలిసారిగా 'ప్రియురాలు'లో తెరకు పరిచయం చేసింది గోపీచందే. మరికొన్ని చిత్రాలకు కథ మాటలు వగైరా కూడా రాశాడాయన. ఐతే, ఎందువల్లనో తన కథంటే సినిమా తీయవచ్చునని ఆయనకూ అనిపించినట్టులేదు; ఆ ప్రయత్నమే చెయ్యలేదు.

## సినిమా

### ఎల్. వి. ప్రసాద్‌కు అవార్డు

దర్శకుడు, నిర్మాత ఎల్.వి. ప్రసాద్‌కు రాష్ట్ర ప్రభుత్వం 1980 రఘుపతి వెంకయ్య అవార్డు యివ్వడానికి నిశ్చయించింది. నిజానికి ప్రసాద్‌కు ఇదేమంత గొప్ప గుర్తింపుకాదు. ఎప్పటివాడు ప్రసాద్! దాదాపు యాభయ్యేళ్ళు తెలుగు సినిమా పరిశ్రమతో పెనవేసుకపోయిన జీవితం ఆయనది. నటుడుగా ప్రవేశించి, ద్రోహి, మనదేశం, సంసారం, షావుకారు పెళ్ళిచేసిచూడు వంటిచిత్రాలతో దర్శకుడుగా ప్రసిద్ధుడై, హిందీ రంగంలో 'శారద' వంటి చిత్రాలతో నిర్మాతగా స్థిరపడిన అనుభవజ్ఞుడు. తెలుగు దర్శకులలో చాలా మందికి గురువు ఆయన. ప్రసాద్ వద్ద పని చేయకుంటే, అదొక గొప్పగావుండేదా రోజుల్లో [illegible]. అనంతరం [illegible] ప్రసాద్ నవిలో, ఆయన హిందీలో గుట్టు చప్పుడు కాకుండా బాక్సాఫీసు చిత్రాలను నిర్మించి, లక్షలు లక్షలు గడించారు.

తెలుగు సినిమాను సాంఘికాలవైపు మరలించిన వారిలో ప్రసాద్ ముఖ్యుడు. పౌరాణిక జానపదచిత్రాలు ముమ్మరంగా వున్న రోజుల్లో, సినిమాలోక సామాజిక ప్రయోజనం వుందని గుర్తించి, షావుకారు, సంసారం మనదేశంవంటి చిత్రాలకు దర్శకత్వం వహించినవాడాయన. ఆయనకు ఈ అవార్డుకాదు; ఇంతకంటే గొప్ప గౌరవమే జరగాలి.

### సబ్సిడీ భిక్ష లక్షన్నరయింది!

ఆంధ్రదేశంలో తయారయ్యే చిత్రాలకు ప్రభుత్వం పెడుతున్న సబ్సిడీని లక్షరూపాయలనుంచి లక్షన్నరకు పెంచారట. ఐతే ఇందులో కొంత కలిసిఉంది. చిత్రం విడుదలైన వెంటనే లక్ష రూపా

—కొరవ 16 వ పేజీలో

## ఇంటింటా రామాయణం!

బి. మునిరత్నం ఐ. ఎ. ఎస్.

"కూజితం రామరామేతి
మధురం మధురాక్షరమ్
ఆరూహ్య కవితాశాఖాం
వందే వాల్మీకి కోకిలమ్"
రామాయణం ఎందరికో కల్పవృక్షమ్
కాని కొందరికి కది విష వృక్షమ్
కల్పవృక్షంగా ఎందరికో అనుభూతి
విషవృక్షంగా కొందరికి విషాదస్మృతి
రాముడు ఎందరికో మానవాతీతుడు
ఆ రాముడే కొందరికి మానవమాత్రుడు
సీతమ్మ ఎందరికో అమ్మలగన్నయమ్మ
ఈ సీతే కొందరికి సుందరనారి
రామాయణం ఎందరికో పరమ పురాణం
అదే కొందరికి ఆర్య ద్రావిడ సమరగాథ.
కానీ,
ప్రతి పురుషుడూ ఏకపత్నీవ్రతుడైతే,
ప్రతి మహిళా పతిసేవా నిరతురాలైతే,
ప్రతివాడూ పితృవాక్య పాలకుడైతే,
ప్రతిభ్రాత సోదరప్రేమ కలవాడైతే,
ప్రతిమరదీ వదినను తల్లిగా చూస్తే,
ప్రతివదినె మరదిని కొమరుడనుకొంటే,
పాలకులెప్పుడూ ప్రజలతో ఉంటే,
ఆ రాజ్యం రామరాజ్యం
ఆ ప్రతిఇల్లే రామాయణం
రామాయణ ప్రభ ప్రతియింటా
పరమానందంగా ప్రతిబింబిస్తుంటే
భూగోళం లాగానే
ఈ పురాణం స్థిరస్థాయి.


## సమైక్యత-సంఘీభావం-నేటి తక్షణావశ్యకతలు

మనదేశం వివిధ మతాలు, జాతులు, భాషలకు పుట్టినిల్లు. ఈ వైవిధ్యం, సొగసు మన దేశాన్ని రంగుల పుష్పగుచ్ఛంగా తీర్చిదిద్దాయి. ఈ గుచ్ఛంలోని ప్రతిపుష్పాన్ని సంరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపైనా వుంది

అశోకుడు, అక్బరు, నానక్, గాంధీ, నెహ్రూ వంటి మహాపురుషులకు జన్మనిచ్చిన మనదేశం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. హింసాత్మక చర్యలకు పూనుకుని జాతి ప్రగతికి మనం అవరోధం కల్పించడం తగదు.

మతం, భాష, ప్రాంతీయ తత్వాల పేరుతో జరిగే హింసాత్మక సంఘటనలు మన ఆర్థిక వినాశనానికి దారితీస్తాయి.

మన ఆంధ్రప్రదేశ్ ఆదర్శప్రాయమైన మత సామరస్యానికి, ఐక్యతకూ దేశమంతటా పేరుపొందింది.

★ ప్రతి మతాన్ని, ప్రార్థనాస్థలాన్ని గౌరవిద్దాము
★ అన్ని పండుగలు కలిసి జరుపుకుందాం
★ సాంఘిక సమానత్వం, అభివృద్ధికోసం చేయి, చేయి కలిపి పనిచేద్దాం
★ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, లౌకిక విధానాల రక్షణకు ప్రతిజ్ఞ చేద్దాం
★ సహోదరుల్లా కలిసి మెలిసి బ్రతుకుదాం.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్.

No : 24.

# 12-6-81 పునః ప్రారంభం

## నెల్లూరు జిల్లా ప్రజల అభిమాన హోటల్

## పూర్ణా

వెజిటేరియన్ మీల్స్

(ఎయిర్‌కండిషన్డ్)

పూర్ణా లాడ్జి : ఆర్. ఆర్. స్ట్రీట్,

నెల్లూరు : ఫోన్ : 294.

పసందైన వంటకాలతో సంతృప్తికరమైన భోజనం మీకు పాత జ్ఞాపకాలను గుర్తుకు తెస్తుంది.

అదే పూర్ణావారి ప్రత్యేకత.

రుచికి, శుచికి, ప్రజాభిమానానికి మారుపేరు "పూర్ణ"

శుభాకాంక్షలతో:-

పూర్ణ ఏ. యల్. స్టాల్ రైల్వే క్యాంటీన్ - నెల్లూరు.

పూర్ణ క్యాంటీన్ - నెల్లూరు.

పూర్ణ జనరల్ స్టోర్స్ సుబేదారుపేటరోడ్డు - నెల్లూరు,

హోటల్ పూర్ణ స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు.

కె. పి. రావు, బి. కామ్.

పూర్ణ లాడ్జి - ఏయిర్‌కండిషన్డ్ బోర్డింగ్,

నెల్లూరు.

---

# ✱ ఆహ్వానము ✱

ఆర్థిక స్థితిని సుస్థిరం చేయుట ఆశయముగా పెట్టుకొని

మీ అందరి ఆదరాభిమానములు పొందియున్న మేము మా

## నందిని ఫైనాన్షియర్స్

(రిజిష్టర్డు) ఆఫీసు 5/501 బి - శ్రీరంగరాజపురం (రేబాలవారివీధి) నెల్లూరు-2 నందు

## 18-6-81 తేది గురువారము ఉ॥ 9-39 గం.లకు

ప్రారంభించుచున్నామని తెలియచేయుటకు సంతసించుచున్నాము.

తామెల్లరు విచ్చేయ ప్రార్థన.

హైర్ పర్చేజ్, లోన్స్, చిట్స్, ఇంకా ఏన్నో ఆకర్షణీయమైన పొదుపు పథకములు వున్నాయి. ఫిక్సెడ్ డిపాజిట్లు కూడా స్వీకరించెదము

-: భాగస్తులు :-

బచ్చు వెంకటరమణయ్య
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2 ఫోన్ : 283

ఎన్. వి. రత్నం
సంతపేట - నెల్లూరు
ఫోన్స్ : షాపు : 618 రెసి : 1438

కె. వి. చలమయ్య
సంతపేట - నెల్లూరు.
ఫోన్స్ : షాపు : 486. రెసి : 1432

రాతికింద అచ్చయ్య
లక్ష్మీపురం-నెల్లూరు-2 ఫోన్ : షాపు 2218 రెసి 1339

దుందూరు వెంకటకృష్ణయ్య
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు 2 ఫోన్ : 484

నూనె సాయినాధ్
లక్ష్మీపురం - నెల్లూరు.
ఫోన్ : మిల్లు 149. రెసి : 2148

కామిశెట్టి వెంకటకృష్ణారావు, నవాబుపేట - నెల్లూరు ఫోన్ మిల్లు 149 రెసి: 119

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin [illegible] Street, Nellore-1 (A. P.)